# దెబ్బ తిన్న పంటల నివేదిక ఇవ్వండి

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

డీజీపీఎస్ పరికరాన్ని అందజేస్తున్న కలెక్టర్

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 17 : అకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందజేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి వీరూ నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ పాల్గొన్నారు. అలాగే కలెక్టరేట్‌లో రూ.16.78 లక్షల విలువ గల డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డీజీపీఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కుసుమ కుమారికి కలెక్టర్ అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయవచ్చన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయడానికి డీజీపీఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు.

సరస్వతీ పుష్కరాల పనులు పరిశీలిస్తున్న కాటారం సబ్‌కలెక్టర్ మయాంక్ సింగ్

## పుష్కరాల పనులు సకాలంలో పూర్తి చేయాలి

**కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**

మహదేవపూర్ (కాళేశ్వరం), ఏప్రిల్ 17 : కాళేశ్వరంలో చేపట్టిన సరస్వతీ పుష్కరాల పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈవో కార్యాలయంలో దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య, ఇరిగేషన్, విద్యుత్, సింగరేణి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మే 15 నుంచి 26వ తేదీ వరకు కాళేశ్వరంలో జరిగే సరస్వతీ పుష్కరాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నదని, వెంటనే పనులన్నీ పూర్తి చేయాలన్నారు. పుష్కరాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, ఈవో మహేశ్ పాల్గొన్నారు.

## నాసిరకంగా సరస్వతీ పుష్కరాల పనులు

**బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి**

గీతా బాయి

మహదేవపూర్ (కాళేశ్వరం), ఏప్రిల్ 17 : కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతీ పుష్కరాల పనులు నాసిరకంగా జరుగుతున్నాయని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి ఆరోపించారు. గురువారం ఆమె మాట్లాడుతూ మేడిగడ్డ బరాజ్‌లో ఏర్పడిన చిన్న కుంగుబాటును సాకుగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం కాళేశ్వరం ప్రాజెక్ట్‌నే నిర్లక్ష్యం చేసిందన్నారు. దీంతో బరాజ్‌లో చుక్క నీరులేక ఎడారిని తలపిస్తున్నాయన్నారు. కనీసం పుష్కరాలకు వచ్చే భక్తులకు గోదావరిలో నీరు లేని దుస్థితి దాపురించిందన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులు నాణ్యతగా చేపట్టడంలేదన్నారు. పుష్కరాలకు సమయం సమీపిస్తున్నా పనుల్లో వేగం పెంచడంలేదని తెలిపారు. వీఐపీ ఘాట్ వద్ద కొందరు వ్యక్తులు ఎలాంటి అనమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. ఇసుక తరలింపుతో ఘాట్ వద్ద భారీ గుంతలు ఏర్పడ్డాయని చెప్పారు. అధికార యంత్రాగం స్పందించి సరస్వతీ పుష్కరాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని, ఇసుక అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

## కొటేషన్ పద్ధతిలో దేవస్థాన పనుల కేటాయింపు

మంగపేట, ఏప్రిల్ 17 : మండలంలోని మల్లూరు ఆలయంలో వచ్చే నెలలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో వివిధ పనుల కేటాయింపు, ఆలయానికి అవసరమయ్యే కిరాణా సామగ్రి, అలంకరణకు రంగులు, పూలు, స్టేషనరీ తదితర సామగ్రి పంపిణీ చేసేందుకు ఔత్సాహిక వ్యాపారుల నుంచి కొటేషన్‌లు స్వీకరించారు. తక్కువ ధరకు కొటేషన్ చేసిన వారిని గుర్తించి వారికి ఆ బాధ్యతలు అప్పగించారు. కిరాణా సామగ్రి సరఫరా మద్దినేని రామకృష్ణ, తడికల పందిరి ఏర్పాటుకు రేపాల సదానందం, ప్రింటింగ్ రసీదు బుక్కుల సరఫరా వాసవి ప్రింటర్స్ బయ్యారం, రంగుల పంపిణీ శ్రీనివాస షాపు కమలాపురం, పూల అలంకరణ రమేశ్ రాజుపేట అనే వీరు తక్కువ ధరకు కొటేషన్‌లు వేశారు. ఈ క్రమంలో దేవస్థాన ఆవరణలో వీరికి సంబంధించిన పనుల కేటాయింపు జరిపారు. ఈవో సత్యనారాయణ, సిబ్బంది సీతారాములు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

**CHANGE OF FATHER NAME**

★I, **FAZEELATH FATHIMA D/o KHALID** (Old Name) H.No. 14-8-101, Nizampura, Charbouli, Warangal Dist-506002, Telangana State. Have Changed my Father name from KHALID to **ALI MOHAMMED KHALID** (New Name) for all Purposes.

NTW-000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## వడదెబ్బతో ఒకరు మృతి

వెంకటేశ్వర్లు(ఫైల్)

ఏటూరునాగారం, ఏప్రిల్ 17 : మండల కేంద్రంలో వడదెబ్బతో కూలీ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ఒకటవ వార్డుకు చెందిన పలిశెట్టి వెంకటేశ్వర్లు(62)రోజు వారి కూలీ పని చేస్తుంటాడు. బుధవారం కూలీ పనికి వెళ్లిన వెంకటేశ్వర్లు వడదెబ్బకు గురైనట్లు భార్య రమణ తెలిపారు. రాత్రి వాంతులు, విరేచనాలు అయ్యాయని, తీవ్రం కావడంతో అస్వస్థతకు గురై మృతి చెందినట్లు భార్య తెలిపారు.

# రజతోత్సవ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్‌రావు**



మల్లంపల్లి, ఎక్కపల్లిలో వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు పాలెపు శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్‌రావు

ములుగురూరల్/మహదేవపూర్ (కాళేశ్వరం), ఏప్రిల్ 17 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభ వేడుకలకు పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలని పార్టీ మల్లంపల్లి, మహదేవపూర్ మండలాల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం ఆయా మండలకేంద్రాల్లో స్థానిక నాయకులతో కలిసి సభ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించనున్న ఈ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు దండుగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు చీదర సంతోశ్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, నాయకులు రేణిగుంట్ల సురేశ్, పొర్ల ఐలయ్య, రవీందర్, చోటు మహమ్మద్, కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ పెండ్యాల మమతామనోహర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్, మాజీ సర్పంచ్‌లు ఒడేటి పద్మా రవీందర్‌రెడ్డి, కిష్టయ్య, కూరతోట రాకేశ్, వంశీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శిలిషను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులు

## అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం

ములుగురూరల్, ఏప్రిల్ 17 : ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్న భాగ్యనగరం శిరీషకు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా లభించింది. ఈ మేరకు గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం, తోటి అధ్యాపకులు శిరీషను శాలువాతో సత్కరించారు. కేయూలో 'వాణిజ్య శాస్త్ర, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఇంపాక్టు ఆఫ్ సోషల్ మీడియా ప్రమోషన్ ఆన్ లైన్ బయింగ్ బిహేవియర్–ఏ స్టడీ' అనే అంశంపై ప్రొఫెసర్ కే రాజిరెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేశారని తెలిపారు. శిరీషకు ఈ బిరుదు దక్కడం ఆనందంగా ఉందన్నారు. వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ బీ బాలయ్య, అధ్యాపకులు భాస్కర్, కవిత, నాగమణి, సరిత, రాధిక, అనిల్‌కుమార్, ఉదయశ్రీ, శంకర్, జగదీశ్, లత, శ్రీను, మహమ్మద్‌మౌలానా, అనిత, రమేశ్, నవీన్, నాన్ టీచింగ్ సిబ్బంది లక్ష్మి, షరీఫా, ఐలయ్య పాల్గొన్నారు.

## మహదేవపూర్ ప్రధాన రహదారిపై టేకు చెట్టు మాయం

దుండగులు గొడ్డలితో నరికి తీసుకెళ్లిన టేకు చెట్టు

మహదేవపూర్, ఏప్రిల్ 17 : మండల కేంద్రంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం ఎదురుగా ప్రధాన రహదారిపై ఒక టేకు చెట్టు మాయమైంది. గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో చెట్టు మొదలు నరికి తీసుకెళ్లిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గతంలోనూ ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ భారీ ఎండిన టేకు వృక్షాన్ని దుండగులు కోసి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. తాజా మరో టేకు చెట్టు మాయమవడంతో అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటవీ సంపద సంరక్షణ పై ఆ శాఖ అధికారుల నిర్లక్ష్య దోరణితోనే మండలంలో దుండగులు రెచ్చిపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై మండల అటవీశాఖ అధికారి రవిని వివరణ కోరగా ప్రధాన రహదారిపై టేకు చెట్టు నరికినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గాలించి దుండగులను పట్టుకుంటామన్నారు.

గుంతలుగా మారిన పెగడపల్లి – ప్రేమనగర్ రోడ్డు

## గుంతల రోడ్డుపై నడిచేదేలా ?

మహాముత్తారం, ఏప్రిల్ 17 : మండలంలోని పెగడపల్లి నుంచి ప్రేమనగర్‌కు వెళ్లే రెండున్న కిలోమీటర్ల బీటీ రోడ్డు, బోర్లగూడెం నుంచి గజరంపల్లికి పోయే రోడ్లు గుంతలమయంగా మారాయి. 2011–12లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.45 కోట్లతో పెగడపల్లి చెరువు కట్ట పైనుంచి ప్రేమ్ నగర్‌కు బీటీ రోడ్డు వేసింది. ఒక కిలోమీటర్ మేర రోడ్డుపై కంకర తేలడంతో నడవడానికి కూడా ఇబ్బందిగా మారిందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీధర్ బాబుకు అత్యధిక మెజార్టీ ఇచ్చిన ప్రేమ్‌నగర్, గాజురాంపల్లి గ్రామాల ప్రజల రోడ్డుకు నిధులు మంజూరు చేసి పూర్తి వేయాలని కోరారు. అలాగే దేవాదుల ద్వారా సాగు నీరు అందించాలని మంత్రిని వేడుకున్నారు.

## ప్రకాశం బ్యారేజీలో మహిళ మృతదేహం

**చిట్యాల మండలం బావుసింగ్‌పల్లి వాసిగా గుర్తింపు**

చిట్యాల, ఏప్రిల్ 17 : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం బ్యారేజీలో దూకి మహిళ మృతి చెందినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయింది. కాగా, మృతురాలి వద్ద ఉన్న క్యారీ బ్యాగ్ కవర్ అడ్రస్‌తో బావుసింగ్‌పల్లి వాసిగా గ్రామస్తులు గుర్తించారు. గ్రామస్తులు, బంధువుల కథనం ప్రకారం.. చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన సంపెల్లి స్రవంతి (35)కి 15 ఏళ్ల క్రితం బావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావుతో వివాహం జరిగింది. ప్రస్తుతం అతను హనుమకొండలోని ఓ ప్రైవేట్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ కుటుంబంతో సహా అక్కడే ఉంటున్నాడు. స్రవంతి నెల రోజుల క్రితం బాబుకు జన్మనిచ్చింది. మూడు రోజుల క్రితం అర్ధరాత్రి ఇంటి నుంచి బాబును వదిలి వెళ్లిపోయింది. కాగా, స్రవంతి ఈనెల 15న సాయంత్రం ప్రకాశం బ్యారేజ్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎన్‌డీఆర్ఎఫ్ బృందం వారు మృతదేహాన్ని తీసినట్లు విజయవాడ వన్ టౌన్ సీఐ గురు ప్రకాశ్ తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రక్త భాగాల విభజన ద్వారా మెరుగైన చికిత్స

**సెంట్రల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శివదాస్**

రక్త నిల్వల గదిని పరిశీలిస్తున్న దాసి శివదాస్, డీఐ పావణి

ములుగురూరల్, ఏప్రిల్ 17 : దాతల నుంచి సేకరించిన రక్తాన్ని బ్లడ్ బ్యాంకులో శాస్త్రీయ విధానం ద్వారా రక్త భాగాల విభజన(బ్లడ్ కాంపోనెంట్ సేపరేషన్) ప్రక్రియ జరిపి రక్తాన్ని రోగికి కావాల్సిన విధంగా రూపొందించడం వలన రోగులకు మెరుగైన చికిత్స అందుతుందని కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దాసి శివదాస్ అన్నారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పసునూటి పావణితో కలిసి ములుగుజిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఉన్న బ్లడ్ బ్యాంకును తనిఖీ చేశారు. బ్లడ్ బ్యాంకు లైసెన్స్ రెన్యూవల్ ప్రక్రియలో భాగంగా రికార్డులను పరిశీలించేందుకు, బ్లడ్ బ్యాంకులో బ్లడ్ కాంపోనెంట్ సేపరేషన్ ప్రక్రియ అనుమతులు మంజూరు చేసేందుకు రెండు రోజులపాటు బ్లడ్ బ్యాంకులోని మౌలిక వసతులను, యంత్రాలను, ధ్రువీకరణ పత్రాలను పరిశీలించినట్లు తెలిపారు. వారి వెంట బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, సిబ్బంది సతీశ్, కృష్ణ, జయ సుధ, మమత తదితరులు ఉన్నారు.

## తల్లి ఆరోగ్యంతోనే బిడ్డకు పోషకాలు

సీమంతం చేస్తున్న సీడీపీవో రాధికారెడ్డి

మహాముత్తారం/ కృష్ణకాలనీ/ మొగుళ్లపల్లి, ఏప్రిల్ 17 : తల్లులు ఆరోగ్యంగా ఉంటే నే బిడ్డలకు పోషకాలు అందుతాయని సీడీపీవో రాధికారెడ్డి, సూపర్‌వైజర్లు రాజేశ్వరి, రజిత అన్నారు. పోషణ పక్వాడలో భాగంగా గురువారం మహాముత్తారం మండలకేంద్రం, భూపాలపల్లి మండలం ఎర్రాయపల్లి, మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాలకు వారు హాజరయ్యారు. వెయ్యి రోజుల ప్రాముఖ్యత, చిరు ధాన్యాల ప్రయోజనాలు, పోషకాహారం పై వివరించారు. గర్భిణులు మినరల్స్‌తో కూడిన పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. గర్భిణులు, పిల్లలు, బాలింతలు చిరుధాన్యాలు, రాగులు, సజ్జలు, జొన్నలు వంటి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు గర్భిణులకు సీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం, హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహాముత్తారం ఎంపీడీవో శ్రీనివాస రావు, మెడికల్ ఆఫీసర్ దీప్తి, హెల్త్ సూపర్‌వైజర్ ప్రేమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగరాణి, వీణ, శివరాణి, స్వప్న, సూపర్‌వైజర్ మాధవి, హెల్త్ సూపర్‌వైజర్ సునీత, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్లు రజిత, స్వర్ణలత, సరిత, ఏఎన్ఎం శారద, ఎంపీ యూపీఎస్ హెచ్ఎం రజితారెడ్డి, ఆశవర్కర్లు భారతి, పద్మ, శిరీష, అంబాల జగదీశ్ పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

చిట్యాల/ మొగుళ్లపల్లి, ఏప్రిల్ 17 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అదన కలెక్టర్ విజయలక్ష్మి సూచించారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా, మోడల్ విలేజ్‌గా ఎంపికైన ముచిని పరిధిలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణ పనులను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. సకాలంలో పూర్తి చేస్తే బిల్లులు అందుతాయని చెప్పారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఎంపీడీవో జయశ్రీ, ఎంపీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మహేశ్ పాల్గొన్నారు. అలాగే మొగుళ్లపల్లి మండలం అంకుషాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అధికారులు నిత్యం లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ నిర్మాణ ప్రక్రియను పరిశీలించాలని సూచించారు. ఆమె వెంట హౌసింగ్ పీడీ లోకిలాల్, డీఈ శ్రీకాంత్, ఏఈ రాజలింగు, పంచాయతీ కార్యదర్శి సుమత తదితరులు ఉన్నారు.

## సెటప్ బాక్సులు చోరీకి పాల్పడిన ఇరువురిపై కేసు

ఏటూరునాగారం, ఏప్రిల్ 17 : మండల కేంద్రంలోని స్కై విజన్ డిజిటల్ కేంద్రంలో సెటప్ బాక్సుల చోరీకి పాల్పడిన ఘటనలో సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తాజుద్దిన్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం..

మండల కేంద్రంలోని వై జంక్షన్‌లో స్కై విజన్ డిజిటల్ కార్యాలయం నడుస్తుంది. కాగా, ఈ కార్యాలయంలో ఉన్న సెటప్ బాక్సులు చోరీకి గురయ్యాయి. స్కై విజన్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సమీపంలో ఉన్న రేణుకాఎల్లమ్మ ఆలయంలో ఉన్న సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించారు. విచారణ లో భాగంగా సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించగా ఈనెల 9వ తేదీన దొంగతనాలకు పాల్పడి సెటప్ బాక్సులు ఎత్తుకుపోయిన చిత్రాలు వీడియో రికార్డు అయినట్లు ఎస్సై పేర్కొన్నారు. మండలంలో రామన్నగూడెం గ్రామానికి చెందిన అక్కిపెల్లి రాఘవ, గార నిశాంత్‌లు చోరీకి పాల్పడినట్లు వెలుగు చూసిందన్నారు. దీంతో రాఘవ ఇంట్లో తనిఖీ చేయగా సెటప్ బాక్సులు లభ్యమైనట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## భవన నిర్మాణానికి కృషి : ఎమ్మెల్యేజీఎస్ఆర్

కృష్ణకాలనీ, ఏప్రిల్ 17 : ది కాకతీయఖని లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఆయన భవన నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల చంద్రయ్య, గౌరవ అధ్యక్షుడు చెరుకుతోట శ్రీరాములు, ఉపాధ్యక్షుడు కౌటం సురేందర్, ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్ పాషా, సహాయ కార్యదర్శి ఎనగంటి రమేశ్‌యాదవ్, కోశాధికారి తక్కళ్లపల్లి తిరుపతిరావు, టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్ట రవీందర్‌యాదవ్, లారీ ఓనర్లు రోడ్డ రవీందర్‌రెడ్డి, బేతు రమేశ్, బొంతల ప్రభాకర్, జనగాం శ్రీనివాస్, గండి చిరంజీవి పాల్గొన్నారు.

బ్రిడ్జిపై ప్రవహిస్తున్న మోరంచ వాగు

## అకాల వర్షంతో ఉప్పొంగిన మోరంచ వాగు

గణపురం, ఏప్రిల్ 17 : అకాల వర్షంతో అప్పయ్యపల్లి–వెళ్తుర్లపల్లి గ్రామాల మధ్యలోని మోరంచ వాగు గురువారం ఉప్పొంగింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రెండు రోజులు కురిసిన భారీ వర్షంతో బూరుగుపేట, లక్ష్మీదేవిపేట, వెంకటాపురం నుంచి వచ్చే వరద ప్రవాహంతో వాగు ఉప్పొంగి బ్రిడ్జి మీది నుంచి ప్రవహించడంతో వాగవతలి గ్రామాలైన కొండాపురం, గుర్రంపేట, సీతారాంపురం, అప్పయ్యపల్లి, బంగ్లాపల్లి గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

ములుగురూరల్, ఏప్రిల్ 17 : వెంకటాపూర్ మండలకేంద్రంలోని పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు గురువారం సందర్శించారు. మందుల నిల్వలను, ఓపీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. వడదెబ్బ నివారణకు ఏర్పాటు చేసిన జింక్, ఓఆర్ఎస్ కార్నర్‌ను పరిలీంచారు. దవాఖానకు వచ్చిన రోగులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించి వడదెబ్బ నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట వైద్యుడు శ్రీకాంత్, జిల్లా శిశు ఆరోగ్య, వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్, డాక్టర్ గౌతమ్, డెమో సంపత్, మిడ్లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ సంఘ మిత్ర, ఫార్మాసిస్టు రాజమణి, స్టాఫ్ నర్సు మణెమ్మ, ఆయుష్ ఫార్మాసిస్ట్ సంధ్య ఉన్నారు.

## పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు

కన్నాయిగూడెం, ఏప్రిల్ 17 : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యులు వృద్ధులకు కంటి పరీక్షలు చేశారు. కంటి పొరలతో బాధపడుతున్న 23మందిని ములుగు ప్రభుత్వ దవాఖానకు రెఫర్ చేశారు. ఈ శిబిరంలో వైద్యాధికారి అభినవ్, సిబ్బంది తిరుపతిరావు పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యాన వన శాఖ అధికారిగా సునీల్ కుమార్

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 17 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యానవన శాఖ అధికారిగా గురువారం ఏ సునీల్‌కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా ఉద్యాన వన శాఖ అధికారిగా అదనపు బాధ్యతతో విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్లు నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. వెంకటేశ్వర్లు బదిలీతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి పోస్టు ఖాళీ అయిన సందర్భంగా హార్టీకల్చర్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న సునీల్ కుమార్‌కు జిల్లా ఉద్యానవన శాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ సంచాలకుల యాస్మిన్ భాషా ఉత్తర్వులు జారీ చేశారు.

## కార్పొరేట్ కళాశాల ఎంపికకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 17 : కార్పొరేట్ కళాశాల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డీ సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు 2025–26 సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, వికలాంగ, మైనార్టీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ శిక్షణ అందించేందుకు http://telanganacpass.cgg.gov.in ద్వారా ఏప్రిల్ 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 9908843340 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## 'ఆధునిక కవితోద్యమాలు'పై అంతర్జాల సదస్సు

మహదేవపూర్, ఏప్రిల్ 17 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 'ఆధునిక కవితోద్యమాలు' అనే అంశంపై అంతర్జాల సదస్సు నిర్వహించారు. సదస్సులో ప్రముఖ కవి, రచయిత నందిని సిదారెడ్డి సమాజంలో మార్పులు వస్తున్నప్పుల్లా కవిత్వం ద్వ